మైనార్టీ గురుకులాల్లో దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, ఆగస్టు 8 : జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ మైనార్టీ గురుకుల బాలబాలికల పాఠశాల/కళాశాలలో ఈ విద్యాసంవత్సరం మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బీ రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగామ(బాలుర)లో 5వ తరగతిలో 18 సీట్లు, ఆరులో 34, ఏడులో 35, ఎనిమిదిలో 29, ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో 15, బైపీసీలో 15 సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే, స్టేషన్ ఘన్‌పూర్(బాలికలు)లో 5వ తరగతిలో 11 సీట్లు, ఆరులో 20, ఏడులో 10, ఎనిమిదిలో 13, ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో 14, బైపీసీలో 15 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు 93466 77568, 99122 30123, 94419 03130 నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

బీసీ వసతి గృహాల్లో..

జనగామ చౌరస్తా, ఆగస్టు 8 : జిల్లాలోని బీసీ వసతి గృహాల్లో ప్రవేశం కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లుగా బీసీ అభివృద్ధి అధికారి బీ రవీందర్ తెలిపారు. జిల్లాలోని 10 పాఠశాల వసతి గృహాలు, 6 కళాశాల వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రవేశం కల్పించనున్నట్లు పేర్కొనారు. ఆసక్తిగలవారు ఈ నెల 20లోపు https://bchostels.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వయనాడ్ బాధితుల కోసం విరాళాల సేకరణ

జనగామ చౌరస్తా, ఆగస్టు 8 : కేరళలోని వయనాడ్ బాధితులను ఆదుకోవడానికి గురువారం జిల్లా కేంద్రంలో సీపీఎం జిల్లా, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ ప్రారంభించారు. రైల్వే స్టేషన్ రోడ్డు, పాత బీటు బజార్, బులియన్ మర్చంట్ ప్రాంతాల్లో ప్రజల నుంచి స్వచ్ఛందంగా రూ.10, 200 సేకరించినట్లు నాయకులు తెలిపారు. నాయకులు ఇర్రి అహల్య, బూడి ద గోపి, జోగు ప్రకాశ్, ఉపేందర్, లింగం, కల్యాణి, లలిత, ఉపేందర్, వెంకటేశ్, రజిత, సౌందర్య, పద్మ, శ్రీదేవి పాల్గొన్నారు.

'కరెన్సీపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి'

జనగామ చౌరస్తా, ఆగస్టు 8 : అంబేద్కర్ ఫొటోను కరెన్సీ నోటుపై ఆర్‌బీఐ ముద్రించాలని కోరుతూ యూపీ మాజీ ఉప ముఖ్యమంత్రి దినేశ్ శర్మ, భారత్ జోడో కన్వీనర్ ప్రొఫెసర్ యోగేందర్ యాదవ్, పార్లమెంట్ ఓబీసీ ఫ్లోర్ లీడర్ బీద మస్తాన్‌రావు, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అద్దంకి దయాకర్‌కు వినతిపత్రం అందజేసినట్లు గురువారం కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరశురాం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పోరాటానికి వారంతా సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు పేర్కొన్నారు. అలాగే, ఈ నెల 29, 30, 31 తేదీల్లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తమ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **MD KHAJA SHAMSUDDIN** S/o **Md Khaja Moinuddin** R/o H.No. 2-7-848, Alipura, Subedari, Hanamkonda, Hanumakonda Dist., T.S. In my daughter's Passport my Name has been wrongly mentioned as **MOHAMMED KHAJA SHAMSHUDDIN GULRAIZ** instead of **MD KHAJA SHAMSUDDIN.**

NTW-000

CHANGE OF NAME

★I, the undersigned **MUNDADA TARA** (New name) previously called **TARAKUMARI MUNDADA** (Old Name), W/o **SRINIVAS MUNDADA** R/o. H.No: 8-4-90, Sri Krishna Colony, Station Road, Warangal district-506002, T.S. Solemnly declare.

NTW-17189

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివరించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, ఆగస్టు 8 : జిల్లాలో పంచాయతీ ఎన్నికల కోసం ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నూతన ఓటరు లిస్ట్ రూపకల్పనపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఓటర్ల నివేదిక రూపొందించడానికి జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో మాస్టర్ ట్రెయినీలు సంబంధిత అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పడిన నేపథ్యంలో గ్రామాల వారీగా ఓటరు జాబితా రూపొందించడానికి అవసరమైన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం ఓటరు లిస్ట్ ప్రాతిపదికగా తీసుకొని, అసెంబ్లీ నియోజకవర్గం వారీ గా పంచాయతీ ఓటర్ల నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఆర్డీవో వసంత, ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, ఏవో రవీందర్, మాస్టర్ ట్రెయినీలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

వీధి కుక్కలపై మానవత్వం చూపాలి

వీధి కుక్కలపై ప్రతి ఒక్కరూ మానవత్వ చూపాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా పట్టణ కేంద్రంలోని జిల్లా పశువైద్య, పశుసంవర్ధకశాఖ కార్యాలయం ఆవరణలో పెంపుడు కుక్కలకు రేబీస్ వ్యాధి నిరోధక టీకాలను వేశారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో వీధి కుక్కల సర్వే చేపట్టామని, పైలట్ ప్రాజెక్ట్ కింద ఎనిమల్ బర్త్ కేర్ సెంటర్ ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా పశువైద్య, పశుసంవర్ధకశాఖ అధికారులు డాక్టర్ రవీందర్ గౌడ్, మనోహర్ పాల్గొన్నారు.

తల్లి పాలతో బిడ్డకు ఆరోగ్యం

తల్లి పాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై చిన్నారులకు అన్న ప్రాసన చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో వేసిన పెయింటింగ్‌ను అభినందించారు. అనంతరం జామ మొక్కను నాటి, నీరు పోశారు. అలాగే, పక్కనే ఉన్న మండల ప్రజా పరిషత్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. జిల్లా సంక్షేమశాఖ అధికారి జయంతి, 14వ వార్డు కౌన్సిలర్ పేర్ని స్వరూప, సీడీపీవో రమాదేవి, ఏసీడీపీవో సత్యవతి, అర్బన్ సూపర్‌వైజర్ పూర్ణిమ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారికి అన్నప్రాసన చేస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి

జిల్లాలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ప్రధాన సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్‌పై అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 281 పంచాయతీలు ఉండగా, 151 పంచాయతీల్లోనే ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. చిల్పూరు, స్టేషన్ ఘన్‌పూర్, జఫర్‌గఢ్ మండలాలు కూడా ఎల్ఆర్ఎస్ పరిధిలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు స్వీకరించిన దరఖాస్తులను రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ సెక్రటరీ అధికారులు బృందంగా ఏర్పడి, క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, పంచాయతీ అధికారి స్వరూప, ఎంపీడీవోలుపాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జిల్లా నుంచి 'కొండా లక్ష్మణ్ బాపూజీ' రాష్ట్రస్థాయి అవార్డులు పొందిన చేనేత కార్మికులను కలెక్టర్ రిజ్వాన్ బాషా ఘనంగా సన్మానించారు. దేవరుప్పుల మండలం కోలుకొండకు చెందిన రచ్చ కృష్ణమూర్తి, పాము భిక్షపతి అవార్డులు అందుకోవడం జిల్లాకు గర్వకారణమన్నారు. కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

నర్మెటలో నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

న్యాయవాదులపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలి

నర్మెట, ఆగస్టు 8 : న్యాయవాదులపై దాడి చేసిన జనగామ సీఐ, ఎస్సైని సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు కొంపెల్లి అంబేద్కర్ డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలో ఎంఎస్‌పీ జిల్లా నాయకుడు కంతి చరణ్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ మాట్లాడుతూ గతంలో మందకృష్ణ పిలుపు మేరకు కలెక్టరేట్ ముట్టడిలో కూడా ఎమ్మార్పీఎస్ నాయకులపై పోలీసులు లాఠీ చార్జీ చేశారని గుర్తు చేశారు. మహిళ అని చూడకుండా న్యాయవాదిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. వెంటనే దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో లింగాల కనకస్వామి, గడ్డం రవి, జంజాల ప్రతాప్, బొడికె లక్ష్మయ్య, ఎల్లయ్య, అక్కల వెంకటయ్య, పగిడిపాటి దాస్, కొలిపాక సూర్య, గాదర బన్నీ, గడపురం వెంకటయ్య పాలడుగు ప్రకాశ్ పాల్గొన్నారు.

'విద్యాప్రవేశ్' సర్వే పూర్తి : డీఈవో

జనగామ చౌరస్తా, ఆగస్టు 8 : జిల్లాలో విద్యాప్రవేశ్ మూల్యాంకన సర్వే పూర్తయినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కే రాము తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, అవగాహన స్థాయి, సామాజిక-మానసిక ఎదుగుదల, వివిధ సహ పాఠ్యాంశాల్లో వారి నైపుణ్యాలను తెలుసుకోవడానికి జాతీయ స్థాయిలో ఎంపిక చేసిన కొన్ని ప్రాథమిక పాఠశాలల్లో మూడు రోజులుగా సర్వే చేపట్టినట్లు పేర్కొన్నారు. తొలిరోజు జనగామ మండలం వెంకిర్యాల ప్రాథమిక పాఠశాల, రెండో రోజు పెంబర్తి ప్రాథమిక పాఠశాల, గురువారం జిల్లా కేంద్రంలోని ధర్మశాల వీధి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గుణాత్మక విద్య సమన్వయ అధికారి శ్రీనివాస్, గౌసియా బేగం, ఉపాధ్యాయులు నవీన్, అనిల్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మండల స్పెషల్ ఆఫీసర్‌గా వసంత

పాలకుర్తి, ఆగస్టు 8 : పాలకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్‌గా, డీఆర్‌డీఏ పీడీ ఎన్ వసంత గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన స్పెషల్ అధికారి మొగులప్ప నారాయణపేట జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ మేరకు స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన వసంతకు ఎంపీడీవో రాములు, సూపరింటెండెంట్ రవీందర్, సీనియర్ అసిస్టెంట్ రాజగోపాల్, ఏపీవో మంజుల, సిబ్బంది గట్టుమల్లు, అనురాధ, రమేశ్, యాకూబ్, వెంటేశ్వరాచారి శుభాకాంక్షలు తెలిపారు.

తేలు కాటుతో రైతు మృతి

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 8 : మండలంలోని కోమటిగూడం గ్రామానికి చెందిన రైతు దాసరి యాదగిరి(55) తేలు కాటుతో మృతిచెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం.. బుధవారం రోజు మాదిరిగా కట్టె కొట్టె పనికి పోయిన యాకయ్య పనిచేస్తున్న క్రమంలో తేలు కుట్టింది. దీంతో మంత్రం వేయించుకుని, చికిత్స చేయించుకున్నాడు. అర్ధరాత్రి నొప్పి ఎక్కువ కావడంతో జనగామలోని ఏరియా దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందాడు. అతడినికి ఇద్దరు భార్యలు, ముగ్గురు పిల్లలు ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో గ్రామస్తులు తోచిన విధంగా ఆర్థికసాయం అందజేస్తున్నారు. విషయం తెలుసుకున్న పంచాయతీ సెక్రటరీ సంతోష్ బాధిత కుటుంబానికి రూ.5వేలు అందజేశారు. కారోబార్ నాగరాజు, పనికర రాజు, పనికర సోమయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

చదువుల తల్లికి చేయూత

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 8 : జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండలం శివునిపల్లి గ్రామానికి చెందిన రావుల నాగన్న, కవిత దంపతుల కూతురు అఖిల 2024-25 ఏపీ ఈ సెట్(ఈఈఈ విభాగం)లో రాష్ట్ర స్థాయి మూడో ర్యాంకు సాధించి జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చింది. ఆమెది నిరుపేద కుటుంబం కావడంతో ఆమె ఉన్నత చదువుల కోసం స్థానికుడైన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మంగు వేదప్రకాశ్, తన మిత్రుల సహకారంతో రూ.30వేలు ఆర్థిక సాయం అందించాడు. రావుల రాంగోపాల్‌రెడ్డి, జీ సత్యనారాయణ, గట్టు ప్రదీప్‌కుమార్ గౌడ్, లింబగిరి, వర్మ, సంజీవ్ కుమార్, రాజుల దేవి, ఎడ్ల రాజేందర్, వీ వెంకట్, అనిల్ కుమార్, కోటిరెడ్డి, అంజన్ కుమార్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 8 : మండలంలోని చాగల్లు గ్రామానికి చెందిన వైట్ల వెంకటయ్య పెద్ద కుమారుడు వైట్ల నర్సయ్య(55) అనారోగ్యంతో బుధవారం మృతిచెందగా విషయం తెలుసుకున్న సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి మృతుడి కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆర్థిక సాయం అందించారు. చేపూరి ప్రభాకర్, ఐలపాక శ్రీనివాస్, పొన్న రాజేశ్, ముకేశ్ పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

బచ్చన్నపేట, ఆగస్టు 8 : మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన కురాం వెంకటయ్య కుమారుడు ఉమేశ్ రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో వైద్య ఖర్చుల నిమిత్తం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత, సామాజిక సేవా కార్యకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పేద వర్గాలకు తను తోచిన విధంగా సాయం చేయడంలో ముందుంటానని అన్నారు. పేదలకు సాయం చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో తేలు కిష్టయ్య, కొప్పురపు రమేశ్‌రెడ్డి, చెవిటి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

షూటింగ్ బాల్ అసోసియేషన్ మండల కమిటీ

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 8 : మండల షూటింగ్ బాల్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మారపల్లి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా కడారి క్రాంతి, ఒగ్గు రాజు, ప్రధాన కార్యదర్శిగా నర్సింగోజు చందర్, సహాయ కార్యదర్శులుగా చింత కింది సుధాకర్, ఎండీ సఫీర్, కోశాధికారిగా బూర్ల రమేశ్, ఈసీ మెంబర్లుగా రాజారపు మహేందర్, ఏదునూరి రాజు, ఆకారపు అశోక్ ఎన్ని కైనట్లు జిల్లా చైర్మన్ ఇనుగాల యుగేంధర్ తెలిపారు. జిల్లా నాయకులు మంద రమేశ్, పురమాని రజాక్, బొజ్జపల్లి సుభాష్, భూక్యా సుధాకర్, అన్నెపు కుమార్ పాల్గొన్నారు.

జోరుగా కొనసాగుతున్న 'స్వచ్ఛదనం-పచ్చదనం'

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, ఆగస్టు 8 : జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. నాలుగో రోజు గురువారం గ్రామాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్టేషన్ ఘన్‌పూర్ ప్రభుత్వ దవాఖానలో వైద్యులు, సిబ్బంది కలిసి పంచాయతీ సిబ్బంది సహకారంతో దవాఖాన ఆవరణలో పిచ్చి మొక్కలను తొలిగించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ వీరాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి ఏదునూరి సత్యం, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, డాక్టర్లు జనార్దన్, రవికుమార్, సంధ్యారాణి, వెంకటకృష్ణ పాల్గొన్నారు. పాలకుర్తిలోని కస్తూర్బా బాలికల పాఠశాల, పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో రాములుతో కలిసి డీఆర్డీవో, మండల స్పెషల్ ఆఫీసర్ వసంత పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, నవీన్, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే, పాలకుర్తి పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య మొక్కలు నాటారు. సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సైలు ఎం సాయి ప్రసన్నకుమార్, లింగారెడ్డి, శ్రవణ్‌కుమార్, రాజిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. దేవరుప్పుల పోలీస్‌స్టేషన్‌లో కూడా ఏసీపీ నర్సయ్య, సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సై సృజన్‌కుమార్ మొక్కలు నాటారు. అలాగే, మండలకేంద్రంలోని బాలయేసు పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజ్ సూసాయప్పన్ పాల్గొన్నారు బచ్చన్నపేట మండలంలో ఎంపీడీవో మల్లికార్జున్ పలు గ్రామాల్లో పర్యటించి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. లింగాలఘణపురం మండలం కళ్లెంలో ఎంపీడీవో జలేందర్‌రెడ్డి, వైద్యాధికారి కరుణాకర్‌రాజు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పశువైద్యాధికారి అనిత పాల్గొన్నారు. జఫర్‌గఢ్ ప్రభుత్వ దవాఖానలో వైద్యాధికారి విష్ణు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది చెత్తను తొలగించారు. అనంతరం మొక్కలు నాటారు. వైద్యులు శోభ, రజిని, సీహెచ్‌వో ఇందిర పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : ప్రభుత్వ దవాఖానలో పాల్గొన్న వైద్య సిబ్బంది.

పాలకుర్తి రూరల్ : పోలీస్‌స్టేషన్‌లో మొక్క నాటుతున్న వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య

అవినీతి రహిత నియోజకవర్గమే లక్ష్యం

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

చిల్పూరు, ఆగస్టు 8 : అవినీతి రహిత నియోజకవర్గంగా మార్చడమే తన లక్ష్యమని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం వన మహోత్సవంలో భాగంగా విద్యార్థులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. అనంతరం ఎంఆర్‌సీ భవనంలో ఎంపీడీవో శంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు సంక్షేమ పథకాల కోసం ఎవరికీ డబ్బులు ఇవ్వొద్దన్నారు. ఎవరైన డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. చిల్పూరు మండలంలో 58 మంది లబ్ధిదారులకు రూ.17.16లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం మల్కాపూర్ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గడ్డం నారాయణ మృతి చెందగా అతడి మృతదేహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ మాధవీలత, డీటీ రామారావు, ఎంఆర్ఐ కల్వల శ్రీనివాస్, ఏపీవో మోహన్‌రావు, చిల్పూరు ఆలయ మాజీ చైర్మన్ పోట్లపల్లి శ్రీధర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, ఎండీ షకీల్, కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, మల్లారెడ్డి, మాజీ సర్పంచ్‌లు భూక్యా సుధాకర్‌నాయక్, ఎదునూరి రవీందర్, రూప్లానాయక్, రామ్‌దాస్ పాల్గొన్నారు.

చిల్పూరులో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ఆయిల్ పామ్‌తో అధిక దిగుబడి

పాలకుర్తి, ఆగస్టు 8: ఆయిల్ పామ్‌తో అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ అధికారి శ్రీధర్ తెలిపారు. గురువారం మండలంలో ముత్తారంలో రైతు అనంతరావు సాగు చేసిన ఆయిల్ పామ్ తోటను సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన అనంతరావు 36 ఎకరాల్లో సాగు చేసిన ఆయిల్ పామ్ తోట 34 నెలల్లోనే కోతకు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఐదు దఫాలుగా గెలలు కోయగా 38 టన్నుల వరకు దిగుబడితో రూ. 5లక్షల ఆదాయం వచ్చినట్లు వివరించారు. రైతులు అపోహలు లేకుండా ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ అధికారి వరుణ్ పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలింపు

పట్టించుకోని అధికారులు.. టిప్పర్‌ను అడ్డుకున్న గ్రామస్తులు

రఘునాథపల్లి, ఆగస్టు 8 : మండలంలోని అశ్వరావుపల్లి శివారులో గుట్టలు, కెనాల్ కాలువ మట్టిని టిప్పర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నా మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పొదల నాగరాజు ఆరోపించారు. అక్రమంగా మట్టిని ఓ ప్రైవేట్ వెంచర్‌కు తరలిస్తుండగా గ్రామస్తులతో కలిసి ఆయన గురువారం టిప్పర్లను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ వారం, పది రోజులుగా గుట్టలను తొలిచి మట్టిని టిప్పర్ల సహాయంతో నిడిగొండ శివారులోని ఓ ప్రైవేట్ వెంచర్‌కు తరలిస్తున్నారని ఆరోపించారు. అయినా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. టిప్పర్లు అధికలోడుతో మట్టిని తరలించడం వల్ల రోడ్లన్నీ గుంతలు పడి అధ్వానంగా మారాయన్నారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, మట్టి తరలింపును అడ్డుకోవాలని, లేకపోతే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాగుల కొంరయ్య, మంద భిక్షపతి, గొర్ల బుచ్చయ్య, కుర్ర దిలీప్, తూరుగొండ నవీన్, రాగుల రాజు పాల్గొన్నారు

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జిల్లా వ్యాప్తంగా జీపీ సిబ్బంది నిరసనలు

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, ఆగస్టు 8 : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి, సమస్యలను పరిష్కరించాలని జీపీ సిబ్బంది డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా నిరసనలు తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద సఫాయి బంద్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు, సభ్యులు కొడెపాక యాకయ్య, జీడి ఆనందం, పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు బోసు రాజు, కార్యదర్శి రావుల జగన్నాథం, కుంభం రాజు, వేల్పుల స్వామి, దామెర రవి, చింత వినయ్, గాదే లక్ష్మి, గుర్రం లాజర్, గాదే బక్కయ్య, ప్రవీన్ పాల్గొన్నారు. జనగామ ఎంపీడీవో కార్యాలయం ముందు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సమ్మె చేశారు. మల్లాచారి, పాషా, సుదర్శన్ పాల్గొన్నారు. పాలకుర్తిలో జరిగిన ధర్నాకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు మద్దతు ప్రకటించారు. సంఘం నాయకులు దారవత్ శ్రీనివాస్, గుండెవెని కుమార్, యాదిరెడ్డి, గాదేపాక పరంజ్యోతి, జర్పుల సుందర్, కూనుసోతు రమేశ్, లక్ష్మీ, అజిమా, అరుణ, విజయ, జలగం రాజు, గాదరి యాకయ్య పాల్గొన్నారు. బచ్చన్నపేట ఎంపీడీవో కార్యాలయం